జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 3-8-2025 పేజీలు : 9

## పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా

# ప్రభుత్వ పాలన



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఆగస్టు-02:** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 రూపాయల విలువ గల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం
- వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన
- నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

9 లో..

## యూరియా సరఫరాపై అసత్య ఆరోపణలు చేసి

# హైదరాబాద్ పరారైన కోరుట్ల ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే సంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు డిమాండ్

4 లో..



## ముత్తారం సర్కారు దావకానను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

8





## మంత్రుల పర్యటన

# అడ్డుకుంటాం

మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

మిగతా 5లో...

# బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్



**జగిత్యాల టౌన్ ఆగస్ట్ 2 ( ప్రజాజ్యోతి):** జూనియర్ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని బీ.సీ న్యాయవాదుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు ఎక్కువ అయ్యాయని వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని అన్నారు. యువ న్యాయవాదులకు స్టైఫండ్ రూ.10 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేశారు .హెల్త్ ఇన్సూరెన్స్ పరిధిని పెంచాలని, స్టేషన్ బెయిల్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ న్యాయవాదులకు వారి ప్రాక్టీస్ ప్రారంభంలో ఆర్థికంగా సహాయపడటానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు వృత్తిపరమైన మార్గదర్శకం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# ఒకే మార్గం వేర్వేరు చార్జీలు: ఆర్టీసీపై ప్రజల ప్రశ్నలు

**జగిత్యాల,ఆగస్టు 2, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రజలకు సౌకర్యవంతమైన, తక్కువ ధరలో ప్రయాణ సౌకర్యం అందించడం లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) గత కొంతకాలంగా వరుసగా చార్జీలను పెంచుతూ వస్తోంది. ఇంధన ధరల పెరుగుదల, నిర్వహణ వ్యయాలు, వేతన భారం వంటి కారణాలను చూపుతున్నా, పెంపు విధానం, న్యాయం, సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా, ఒకే దూరం, ఒకే మార్గం, ఒకే రకమైన బస్సులో ప్రయాణం చేసినా, వేర్వేరు డిపోల బస్సులు వేర్వేరు చార్జీలు వసూలు చేయడం మరింత అన్యాయంగా మారింది. 2025 ఆగస్టు 2 శనివారం రోజున జగిత్యాల నుండి కోరుట్ల వరకు జరిగిన ఒక ఉదంతం దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. జగిత్యాల డిపో బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడి నుండి 40 రూపాయలు వసూలు చేయగా, అదే దూరం, అదే మార్గంలో హనుమకొండ డిపో బస్సులో ప్రయాణించిన మరొక ప్రయాణికుడి నుండి 50 రూపాయలు వసూలు చేశారు.కేవలం డిపో ఆధారంగా 10 రూపాయల తేడా రావడం ఆశ్చర్యకరమే కాక, అన్యాయం కూడా.చట్టపరమైన కోణంభారత రాజ్యాంగంలోని ధరాఖాస్తు 14 (సమానత్వ హక్కు) ప్రకారం, ఒకే పరిస్థితుల్లో ఉన్న పౌరులకు సమానమైన సేవలు, సమానమైన ధరలు అందించాలి. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆర్టీసీ వంటి సేవా సంస్థలు ఈ హక్కును ఉల్లంఘించకూడదు.వినియోగదారుల పరిరక్షణ చట్టం, 2019 ప్రకారం:విభాగం 2(47): ఒకే రకమైన సేవకు అన్యాయంగా వేర్వేరు ధరలు వసూలు చేయడం అన్యాయ వ్యాపార పద్ధతిగా పరిగణించబడుతుంది.విభాగం 2(11): ఒక సేవలో నాణ్యత, షరతులు, ధరలో లోపం ఉంటే దాన్ని సేవలో లోపంగా పరిగణిస్తారు.విభాగం 35: వినియోగదారు ప్రత్యక్షంగా జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిటీలో ఫిర్యాదు చేయవచ్చు.వినియోగదారుల న్యాయస్థానం తీర్పు అవకాశంఈ అంశం వినియోగదారుల న్యాయస్థానానికి వెళితే:విభాగం 39(1) ప్రకారం సంస్థకు, వసూలు చేసిన అదనపు మొత్తాన్ని





తిరిగి చెల్లించమని ఆదేశం ఇవ్వబడుతుంది.మానసిక వేధింపుల కారణంగా ?1,000 నుండి ?10,000 వరకు పరిహారం చెల్లించమని ఆదేశించవచ్చు.భవిష్యత్తులో ఒకే దూరానికి వేర్వేరు ధరలు వసూలు చేయరాదని ఆర్టీసీకి హెచ్చరిక జారీ చేయవచ్చు.డిపో మేనేజర్ల బాధ్యతడిపో మేనేజర్లు చార్జీల పట్టికలు, మార్గం, దూరం వంటి వివరాలను క్రమం తప్పకుండా సమీక్షించి, రాష్ట్రవ్యాప్తంగా సమానమైన చార్జీలు వసూలు అయ్యేలా చూసే బాధ్యత వహించాలి. పాత రేట్ల పట్టికలు లేదా వేర్వేరు రేట్ల విధానం కొనసాగించడం వల్లనే ఈ తేడాలు వస్తున్నాయి. ఇది పరిపాలనా లోపం మాత్రమే కాక, ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య.ప్రజల విజ్ఞప్తిప్రజలు కోరుకునేది సులభం %-% ఒకే దూరం, ఒకే మార్గం, ఒకే రకమైన బస్సు ఉన్నప్పుడు, ఒకే ధర ఉండాలి. రవాణా శాఖ, టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా ఏకరీకృత చార్జీల విధానం అమలు చేయాలి. ప్రతి బస్సులో మార్గం, దూరం, చార్జీలు స్పష్టంగా ప్రదర్శించేలా కట్టుబడి ఉండాలి.తుది సూచనవినియోగదారుల న్యాయస్థానం వరకు వెళ్లాల్సిన అవసరం రాకుండా, ఆర్టీసీ స్వయంగా ఈ సమస్యను పరిష్కరించాలి. కానీ, అన్యాయం జరిగితే, ప్రతి పౌరుడు చట్టం ఇచ్చిన హక్కులను వినియోగించి, ఫిర్యాదు చేయాలి. ఇది కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాదు, భవిష్యత్తులో ఇతర ప్రయాణికులు మోసపోకుండా ఉండేలా చేసే సమాజపరమైన బాధ్యత కూడా.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్




**జగిత్యాల టౌన్, ఆగస్టు 2, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## డి.సి.బి బ్యాంక్ ఆధ్వర్యంలో
# ఉచిత మెగా వైద్య శిబిరం




**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 02, ప్రజాజ్యోతి:** డి సి బి బ్యాంక్ జగిత్యాల బ్రాంచ్ మరియు కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వార్ల ఆధ్వర్యంలో 2025 ఆగస్ట్ 02 శనివారం రోజున జగిత్యాల కేంద్రంలోని డి.సి.బి బ్యాంక్ మోతే బ్రాంచ్ సిబ్బంది కి, ఖాతాదారులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వంశీ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ...ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో బ్యాంకు మేనేజర్ రాజేశం, సిబ్బంది మరియు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గౌతం పోట్రు మార్క్..

**- మెడికల్ బోర్డులో మొదలైన మార్పు**

**- కారుణ్య నియామకాలలో పారదర్శకతకు నాంది**



**రామగిరి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :**సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించే మెడికల్ బోర్డు ఇన్వాలిడేషన్ పరీక్షల్లో పలు అవకతవకలు జరిగినట్లు గతంలో ఆరోపణలు వెల్లువెత్తిన తరుణంలో.. ఆరోగ్యపరమైన తక్కువ సమస్యలు ఉన్నా కూడా, అనుచిత మార్గాల్లో 'అన్‌ఫిట్' సర్టిఫికెట్ పొందుతూ, వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుకున్న దుర్వినియోగ ఘటనలు నమోదయ్యాయనే ప్రచారం గత కొంతకాలంగా జోరుగా కొనసాగుతూ వస్తుంది. ఈ దశలో డైరెక్టర్ (పర్సనల్)గా గౌతమ్ పోట్రు బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. వ్యవస్థ పద్ధతుల్లో నిఖార్సైన పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు, దరఖాస్తుదారుల ఆరోగ్య నిబంధనలపై గట్టి ప్రమాణాలు అమలు చేశారు. అందుకు అనుగుణంగానే కొత్తగూడెం మెడికల్ బోర్డులో పరీక్షల్లో మొత్తం 52 మంది పరీక్షలో పాల్గొనగా, వారిలో కేవలం నలుగురు మాత్రమే "అన్‌ఫిట్"గా గుర్తించబడ్డారు. గతంతో పోలిస్తే ఇది గణనీయమైన మార్పు. ఈ సంఖ్య గత సంవత్సరాలలో నమోదైన అన్‌ఫిట్ శాతంతో పోలిస్తే ఎంతో తక్కువగా ఉండటం గమనార్హం. ఈ మార్పుల నేపథ్యంలో, మెడికల్ బోర్డు వ్యవస్థపై ఉన్న అనుమానాలు తగ్గుతున్నాయని ఉద్యోగ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇకపై న్యాయమైన ప్రమాణాలతో, సుస్థిరమైన విధానాలతోనే డిపెండెంట్ ఉద్యోగాలు లభిస్తాయన్న నమ్మకం కార్మికుల్లో వ్యక్తమవుతోంది. గౌతమ్ పోర్టు నాయకత్వంలో చేపట్టిన ఈ సంస్కరణలు సంస్థ పరిపాలనలో నైతిక విలువలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, నాణ్యతా నియంత్రణపై అవిశ్రాంతంగా పర్యవేక్షణ కొనసాగుతున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగ నియామకాల్లో నిజాయితీని కాపాడేందుకు ఆయన చేస్తున్న ఈ కృషి సింగరేణి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని కార్మిక వర్గాలు భావిస్తున్నాయి.

## క్రికెట్ లో సత్తా చాటిన కొడిమ్యాల కుర్రాడు

**ఆల్ రౌండ్ ప్రతిభ చూపిన తక్షిల్ ను అభినందించిన ప్రిన్సిపాల్**

**కొడిమ్యాల,ఆగస్ట్ 02,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎర్రోజు తక్షిల్ హైదరాబాద్ లోని మైనాబాద్"వన్ ఛాంపియన్ గేమ్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో సత్తా చాటాడు.టుడే లీగ్ మ్యాచులో 127 రన్స్,5 వికెట్స్ తీసి ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా ఆల్ రౌండ్ ప్రతిభ చూపిన తక్షిల్ ను ప్రిన్సిపాల్ వేణు,ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ భాన్కర్,అధ్యాపకులు,విద్యార్థులు అభినందించారు.



## గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల తీర్మానం**





**కోరుట్ల ఆగస్ట్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల పట్టణంలోని కోట,గడి బురుజుల యొక్క గ్రామ కంఠం చెందిన భూములను, భూ కబ్జాల నుండి కాపాడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.శనివారం రోజున కోరుట్ల డివిజన్ లోని సి.ప్రభాకర్ భవనంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని సమావేశం సుతారి రాములు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ గడి బురుజు ఆభది స్థలం మూడు ఎకరాల 21 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిముత్తం గతంలో మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్ కు లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారు, గతంలో గడి బురుజుల చుట్టూ 300 మీటర్ స్థలాన్ని వదిలీ పెట్టి , ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన బలపరచడమైనది, అట్టి నిబంధనలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించడం అయినది. ఇట్టి తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ ,గౌరవ పార్లమెంట్ సభ్యుడు అరవింద్, శాసనసభ్యుడు కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ,లు దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకొని ఆ గ్రామ కంఠస్థల భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశం లో చెన్న విశ్వనాధ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్, చింత భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకుడు వేగ్యారపు మురళి, అన్వర్, నాయకుడు గజ్జెలి రాజ గణేష్, ముజాహిద్, మహిపాల్ నాయక్, మౌలానా, రామీల రాంబాబు, కుంచం శంకర్, ఎల్లా పోశయ్య, భూపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల, ఆగస్టు02, ప్రజాజ్యోతిః**

2025 ఆగస్ట్ 03 ఆదివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:30 గంటల వరకు జగిత్యాల టౌన్ లో లైన్ పని దృష్యా జగిత్యాల టౌన్ 1సెక్షన్ పరధిలోని రాంబజార్, ఎల్ జి రామ్ లాడ్జి ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని విద్యుత్ శాఖ అధికారి గంగారాం డిఈఈ ఆపరేషన్స్ జగిత్యాల వారు తెలిపారుకావున వినియోగదారులసహకరించగలరు అని కోరారు.

## యూరియా సరఫరాపై అసత్య ఆరోపణలు చేసి హైదరాబాద్ పరారైన కోరుట్ల ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే సంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు డిమాండ్**



**కోరుట్ల ఆగస్ట్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిపడ చేయడం లేదని ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయారు అంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావుతీవ్రంగా మండిపడ్డారు .ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రైతులకు యూరియా సరఫరా లో జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తేనే పట్టాదారు పాస్ బుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు పత్రికముకంగా చేశారు. దీనికి స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని అలాగే జింకు కొనుగోలుకు ఏ ఒక్క రైతును కూడా ఇబ్బంది పెట్టడం లేదని ఈ విషయం నిరూపించడానికి తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఈనెల 2న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేసిన విషయం విధితమే .అయితే స్థానిక ఎమ్మెల్యే ఈరోజు రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని కృష్ణ రావు అన్నారు .ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చ కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ చర్చకు రాకుండా వెళ్ళిపోయాడు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పంట ప్రారంభమైన నాటి నుండి రైతులకు సరఫరా చేసినటువంటి యూరియా కంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగు అంతలఎక్కువ యూరియా సరఫరా చేసిందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కంటే ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం 2166 టన్నుల యూరియా అదనంగా సరఫరా చేసిందని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కోతవిధిస్తుందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి తో రైతులకు సరిపడా యూరియా అందించిందని అన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం సొంత బడ్జెట్ నుండి 21 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసింది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు దీంతోపాటు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా అందజేసిందని అన్నారు అలాగే రేషన్ కార్డులు అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని దీంతోపాటు ధనవంతుడు బీదవాడు అనే తేడా లేకుండా ధనవంతుడితో సమానంగా బీదవాడు భోజనం చేయాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు అలాగే రేషన్ కార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చిందని ఈ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నదని దీంతో బెంబేలెత్తిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఏమాత్రం అవగాహన ఎమ్మెల్యే సంజయ్ కి లేదని నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే ఉంటాడని కేవలం ఒక్క వారం రోజులు నియోజకవర్గం లో ఉంటాడని ఆ వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి తెల్లవారితే హైదరాబాదు చేరుతాడు అని అన్నారు. మెట్పల్లిలోనే ఉంటానని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాట ఇచ్చి నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే గడుపుతున్నాడని అన్నారు. ఇది ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని ఆ యామండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మాజీ జడ్పిటిసిలు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం

**- ఫోర్ట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం**



**కోరుట్ల ఆగస్ట్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

ఎంతోమంది విద్యార్థులకు విద్యార్థులకు నేర్పిన ఉపాధ్యాయులకు పదవి విరమణ అనేది చిన్న విరామాన్ని అని జగిత్యాల ఫోల్డ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రహీం పేర్కొన్నారు ఈ మేరకు రుబీ గార్డెన్ లో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వసీం, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీం, అమానత్ బ్యాంక్ డైరెక్టర్ నజీబ్ లు అబ్దుల్ రహీం పదవి విరమణ తీసుకున్న సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రహీం మాట్లాడుతూ తాను చిన్నతనం నుండే ఒక ఉపాధ్యాయుడిగా పని చేయాలని ఆ దిశగా విద్యాను నేర్చుకొని ఉపాధ్యాయుడుగా కొలువు సాధించారని తెలిపారు ఎన్నో పాఠశాలలో ఎందరో మంది విద్యార్థులతో విద్యార్థులతో పాటు క్రమశిక్షణ నేర్పి ఎంతో మంది విద్యార్థులను లాయర్లుగా, టీచర్లుగా, పోలీస్ అధికారులుగా, తీర్చిదిద్దడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అంతటి ఆనాదం ఏ ఉద్యోగం చేసిన కలుగకపోవునని ఒక గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయుడు ఉద్యోగామని కొనియాడారు జన్మనిచ్చిన తల్లిని చదువు నేర్పిన గురువుని ఎప్పటికీ మరువబోవమని మంచి హోదాలో ఉన్న విద్యార్థులు చెప్తుంటే కన్నీరు వచ్చేదని విద్యార్థులతో పంచుకున్నారు ఇంతటి కష్టం ఉన్నా సరే విద్యను మర్చిపోకూడదని విద్య నేర్చుకున్న వారు వంద మంది బలవంతులతో ఒకడు సమానమని విద్యార్థులకు తెలిపారు వీడ్కోలు కార్యక్రమానికి వచ్చిన పెద్దలకి, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యాపారంలో కరుణకు స్థానం లేదు..
# కరుణలో వ్యాపారానికి చోటు లేదు

- ప్రొఫెసర్ డా. గంప విజయ్ కుమార్ - ప్రిన్సిపాల్, ఫార్మసీ విభాగం, కె.జి.ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్
- ప్రెసిడెంట్, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసీ ఆఫ్ ఇండియా
- జనరల్ సెక్రటరీ, ఇండియన్ ఫార్మసిస్ట్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ , తెలంగాణ రాష్ట్రం



**జగిత్యాల, ఆగస్ట్ 02, ప్రజాజ్యోతి:** మన జీవన ప్రయాణంలో మనం తరచుగా ఎదుర్కొనే రెండు విరుద్ధ భావాలు కరుణ, వ్యాపారం. కరుణ అనేది హృదయం నుంచి ఉబికి వచ్చే మానవతా శక్తి. అది మనిషిని మనిషితో కట్టిపడేసే మానవ సంబంధం. వ్యాపారం అనేది లెక్కలు, లాభనష్టాలు, ఆర్థిక గణనలపై ఆధారపడే వృత్తి. ఈ రెండు భావనల మధ్య తేడా అర్థం చేసుకోవడంప్రత్యేకంగా యువతకు, విద్యార్థులకు అత్యంత అవసరం. ఎందుకంటే ఈ తరం భవిష్యత్తులో సమాజాన్ని మలచబోతుంది.కరుణ అంటే ఇతరుల బాధను మన బాధగా భావించడం. ఒక స్నేహితుడు కష్టాల్లో ఉంటే అతనికి సహాయం చేయడం, ఒక బీదవాడి ఆకలి తీర్చడం, ఒక రోగికి మందులు అందించడం %-% ఇవన్నీ కరుణలో భాగం. ఇవి లాభనష్టాల లెక్కలు చూడవు. కానీ వ్యాపారం లాభం లేకుండా నడవదు. అది గణన, పెట్టుబడి, ప్రణాళిక, క్రమశిక్షణలతోనే నిలబడుతుంది. విద్యార్థులు ఈ రెండు వేర్వేరు గుణాలను గందరగోళం చేయకూడదు.ఇప్పటి యువతలో ఒక ప్రధానమైన తప్పు ధోరణి ఉంది ఏమిటంటే, వారు "సేవ"ను కూడా "వ్యాపారం"గా భావించడం, లేదా "వ్యాపారం"ను "సేవ"గా చూపించడం. ఉదాహరణకు %-% విద్యా రంగం. విద్య అనేది సేవ. విద్యార్థిని మలచడం, అతని భవిష్యత్తు తీర్చిదిద్దడం ఒక ఉపాధ్యాయుని కర్తవ్యము. కానీ ఒకవేళ విద్యను లాభం కోసం మాత్రమే మలుస్తే అది విద్య కాదు, వ్యాపారం అవుతుంది. ఇది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుంది.మరోవైపు, వ్యాపారంలో భావోద్వేగాన్ని కలపడం కూడా తప్పే. ఒక వ్యాపారి కరుణతో వ్యాపారం చేస్తూ నష్టాలను పట్టించుకోకపోతే, ఆ వ్యాపారం నిలబడదు. ఇక్కడ విద్యార్థులకు అర్థం కావలసింది ఏమిటంటే %-% ప్రతి రంగానికి తన తన సూత్రాలు ఉంటాయి. సేవలో లాభనష్టాలు ఉండకూడదు. వ్యాపారంలో కరుణ ఉండకూడదు. కానీ రెండింటిలోనూ మానవత్వం తప్పక ఉండాలి.యువతకు కరుణ నేర్చుకోవడం అనేది మానవతా విలువలను పెంపొందించడం. మనస్నేహితుడు, మన తరగతి సహచరుడు, మన కాలేజీ పరిసరాల్లో ఉన్న వారిని అర్థం చేసుకోవడం, సహాయం చేయడం మన వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా మలుస్తుంది. ఇది "సమాజం పట్ల బాధ్యత" అనే విలువను పెంపొందిస్తుంది. మరోవైపు, వ్యాపార ధోరణి అంటే క్రమశిక్షణ, సమయపాలన, గణన, ప్రణాళిక %-% ఇవి కూడా విద్యార్థులు నేర్చుకోవలసిన విషయాలే. చదువులో సమయాన్ని పద్ధతిగా ఉపయోగించడం, పరీక్షల్లో మార్కుల లెక్కను సరిగ్గా వేసుకోవడం, భవిష్యత్తు కెరీర్ ప్రణాళిక %-% ఇవన్నీ "వ్యాపార ధోరణి"లో భాగమే. కానీ ఇక్కడ భావోద్వేగాలకు, అలసత్వానికి చోటు లేదు.సమాజంలో మనం తరచుగా వింటున్న ఒక మాట %-% "సేవ అనే పేరుతో వ్యాపారం, వ్యాపారం అనే పేరుతో సేవ". ఇది విద్యార్థులకు గొప్ప పాఠం. మనం సేవలో వ్యాపారం కలపకూడదు, వ్యాపారంలో సేవ అనే ముసుగులో వంచన చేయకూడదు. ఈ రెండింటిని వేర్వేరుగా, కానీ ధర్మపరంగా పాటించాలి.మన భారతీయ సంప్రదాయంలో "ధర్మార్థకామమోక్షాలు" అనే నాలుగు పురుషార్థాలు చెప్పబడ్డాయి. అందులో "అర్థం" అంటే ధనం, సంపాదన. కానీ అది ధర్మానికి విరుద్ధంగా కాకుండా ఉండాలి. అంటే వ్యాపారం చేయడం తప్పు కాదు. కానీ ధర్మాన్ని కాపాడుతూ వ్యాపారం చేయాలి. అలాగే కరుణలో వ్యాపారాన్ని కలపకూడదు.యువతకు ఈ విషయాన్ని అవగాహన చేయించడం అత్యంత కీలకం. ఎందుకంటే రేపటి సమాజం వీరిపై ఆధారపడివుంటుంది. ఒక విద్యార్థి జీవితంలో కరుణ, వ్యాపారం అనే రెండు సూత్రాలను సరియైన రీతిలో అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే అతను మంచి పౌరుడిగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా నిలుస్తాడు.అందుకే "కరుణ ఉన్న చోట వ్యాపారం ఉండదు, వ్యాపారం ఉన్న చోట కరుణ ఉండదు" అనే సూత్రవాక్యం విద్యార్థుల మనస్సుల్లో నాటుకోవాలి. సేవలో కరుణ మాత్రమే ఉండాలి. వ్యాపారంలో లాభనష్టాల లెక్క మాత్రమే ఉండాలి. కానీ రెండింటికీ మానవత్వం అనే పునాది తప్పనిసరిగా ఉండాలి.

## కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన



**కోరుట్ల,ఆగస్ట్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, కరెంటు విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ముల్క గంగాధర్ ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో తల్లిపాల వారోత్సవాలు



**కొడిమ్యాల,ఆగస్ట్ 02,(ప్రజాజ్యోతి):** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడి-3 సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లులను ఉద్దేశించి సూపర్వైజర్ ఉమా మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని,ముర్రుపాల ద్వారా బిడ్డకు జీవితానికి సరిపడ వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని,తల్లిపాలల్లో నీటి శాతం ఉంటుంది కాబట్టి ఆరు నెలలు నిండే వరకు బిడ్డకు ఎలాంటి ద్రవ పదార్థాలు ఘన పదార్థాలు ఇవ్వకూడదని అన్నారు.ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ హసీనా,అంగన్వాడీ హెల్పర్,ఆశా కార్యకర్త,తల్లులు,పిల్లలు హాజరయ్యారు.

## సంఘ భవనం కోసం నిధులు కేటాయించండి

**మెట్ పల్లి ప్రతినిధి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి :** మెట్ పల్లి పట్టణ మున్నూరు కాపు సంఘ సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ను కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి సంఘ అభివృద్ధి పనులకు గాను సంఘం భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్, జిల్లా నాయకులు శ్రీకర్ గౌడ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రావణ శనివారం పూజలు



**జగిత్యాల టౌన్, ఆగస్ట్ 02, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని పురానిపేట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో ఉదయం 6 గం లకు సహస్ర తులసి పూజ ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపాసకులు అరుట్ల పూర్ణచంద్ర చార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.తదుపరి తీర్థ ప్రసాద వితరణ చేసారు మధ్యాహ్నం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాదవితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అలయకమిటి భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్



**కొడిమ్యాల,ఆగస్ట్ 02,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది.ప్రిన్సిపాల్ వేణు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భాస్కర్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఆధార్ సవరణతోపాటు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు -02:** ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణ లో ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టెడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డు లో పేరు అక్షరాల సవరణ,పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ చేసి ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని,కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగస్టు 5న 2వ రాష్ట్ర జూనియర్ సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్

**.....జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు - 02:** ఆగస్టు 5న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లోని అథ్లెటిక్ గ్రౌండ్ లో 2వ రాష్ట్ర జూనియర్ %డ% సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ యువ పారా అథ్లెట్లను తమ ప్రతిభను ప్రదర్శించడానికి పోటీ అనుభవాన్ని పొందడానికి విజయవంతమైన క్రీడా కెరియర్ ను నిర్మించుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో పాల్గొనాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాకురుపల్లి తండాలో బోరుబావి త్రవ్వకం ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు2: ప్రజా జ్యోతి :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బాకూర్ పల్లి తండా గ్రామంలో ప్రజలకు నీటి సౌకర్యానికి అవసరమయిన బోర్ వేల్ త్రవకాన్ని ను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి ప్రారంభించారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎం పి బండి సంజయ్ కుమార్ ఎం పి లాడ్స్ నిధులను మంజూరు చేయగా అట్టి నిధులతో గ్రామంలో బోర్ వేల్ త్రవ్వకాలను బీజేపీ నాయకులు ప్రారంభించారు.గ్రామంలో ప్రజలకు నీటి ఇబ్బందులను తొలగించుటకు బోర్వేల్ త్రవ్వకాలకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరిన వెంటనే కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ బోర్ వేల్ కు నిధులు మంజూరు చేశారని అందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బండిసంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ అధ్యక్షులు రేపాక రామ చంద్రారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా కార్యదర్శి బందారపు లక్ష్మారెడ్డి ,మండలప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, నంది నరేష్,



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**కొనరావుపేట:ఆగస్టు. 2(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పన్నెండు లక్షల నలబై రెండు వేల తొమ్మిది వందల రూపాయల చెక్కులు నలబై రెండు మంది లబ్ధిదారులకు కొనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసమే సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ విప్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న అజీమ్ నాయకులు కచ్చకాయల బాల రాజు నందు గౌడ్ రమేష్ రెడ్డి గొల్లె ంకి ంకి ఋఁ రవీందర్ రవి తదితరులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఆగస్టు 02:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం పి. హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసోసియేషన్ కార్యవర్గం



**చొప్పదండి, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** చొప్పదండి గ్రేన్ మార్కెట్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గా కొల్లూరి ఆనందం ఉపాధ్యక్షులు గా యాంసాని సాంబమూర్తి, మాదూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్) , కోశాధికారి గా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి గా సూర రమేష్ ఎన్నికయ్యారు.

# ఎల్లారెడ్డిపేటలో

**అనుమానస్పదంగా వ్యక్తి మృతి . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు2 ప్రజా జ్యోతి:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహా వైన్స్ సమీపంలో కిషన్ దాస్ పేటకు చెందిన ఎర్ర మల్లయ్య అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్ర మల్లయ్య గ్రామంలో వున్న కోతుల బెడదను నివారించుటకు కొండెంగను పట్టుకొని దానిని ఆడిస్తూ గ్రామములో తిరుగుతు వుండేవాడు. శుక్రవారం ఇంటినుండి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఈ రోజు ఎర్రమల్లయ్య ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్ లోని వైన్స్ సమీపంలో ఆవుల షెడ్డు కు దగ్గరలో నిర్జీవంగా పడి ఉండటాన్ని గుర్తించిన వారు అతని అల్లునికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎర్రమల్లయ్య బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటం తోవెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానికి తన సిబ్బందితో వెళ్లిన ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి శవ పంచనామా జరిపి కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఎర్రమల్లయ్య కుభార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది.

## అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో ఘనంగా ఫారెస్ట్ డే వేడుక




**కరీంనగర్ బ్యూరో ఆగస్ట్ 02, (ప్రజాజ్యోతి):**

ఃవిద్యార్థులకు సృజనాత్మకంగా బోధించడం ద్వారా వారు పలు విషయాలను నేర్చుకోవడానికి ఉత్సాహం ప్రదర్శించడంతోపాటు విషయపట్ల సమగ్ర అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక మంకమ్మతోట లోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి "ఫారెస్ట్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాల పట్ల విశ్లేషణాత్మకంగా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉందని ముఖ్యంగా సమాజంలో ప్రభావితం చేసేటువంటి అంశాల గురించి వారికి తప్పనిసరిగా తెలియచేయాలని కోరారు ప్రభావిత అంశాలలో ఒకటైన అడవుల గురించి విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడంతో పాటు అడవిలో కలిగే లాభాల గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేయాలని, అడవుల యొక్క ప్రభావాన్ని ఏ విధంగా ఉంటుందో పలు కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు స్పష్టంగా తెలియజేసి ఆసక్తిని పెంచాలని కోరారు. పలు రకాల ఫలాలను వనరులను కల్పించేది అడవులేనని, అడవుల వలన నీటి సంరక్షణ జరుగుతుందని, ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన వాయు కాలుష్యం నుండి రక్షిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని. శ్రద్ధ వహించాలని.దేశ ఆర్థిక వనరులను పెంపొందించిన వారవుతారని చెప్పారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిశ్రమల యొక్క స్థాపన వలన అడవుల శాతం తరుగుతున్నదని ఇది చాలా విచారకరమైన విషయం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ అడవులను సంరక్షించడానికి పాటుపడాలని, ప్రభుత్వానికి చేయుతగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు కార్యక్రమాలు ముఖ్యంగా అడవి రాజులు, అడవి చేస్తుంది జీవితం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ముఖ్యంగా విద్యార్థులు ఆలపించిన పలు వృక్షాల గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా పాఠశాల ప్రాంతాన్ని అందంగా వివిధ వృక్షాల రూపాలలో అలంకరించారు.పలువురు విద్యార్థులు పలు జంతువుల, వృక్షాల ఆకారాలలో దుస్తులు ధరించి సందడి చేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### 31 వరకు నిషేదాజ్ఞులు కొనసాగింపు.

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 02 ,ప్రజాజ్యోతి:**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టవరమైన చర్యలు తీసుకుంటామని,కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో ఈ నెల 31 వరకు నిషేదాజ్ఞులు కొనసాగిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం శనివారం ఆదేశాలు జారీ చేశారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న



ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,డీజేల వినియోగం,డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

- ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 రూపాయల విలువ గల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం
- వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు - మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి
- ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ,
  మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు






**రామగిరి, ఆగస్టు02 (ప్రజాజ్యోతి) :**

పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరఫున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సోమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్ర మంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, మంథని ఏఎంసీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మరియు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# తాహాసిల్దార్ కు వినతి పత్రం



**కొనరావుపేట: ఆగస్టు.2(ప్రజా జ్యోతి):** మండలంలోని నిమ్మ పెల్లి గ్రామ శివారు పరిధి వరకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక పర్మిషన్ ఇవ్వాలని నిమ్మపెల్లి మాజీ ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్ గోగు ప్రతాపరెడ్డి కొనరవుపేట డిప్యూటీ తాహసిల్దార్ ప్రవీణ్ కు వినతిపత్రం సమర్పించారు వట్టిమల్ల మరిమడ్ల బావుసాయిపేట కొండాపూర్ వెంకట్రావుపేట గ్రామాలకు ఇసుక రవాణాకు పర్మిషన్ ఇవ్వవద్దని వీటి వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని వాగు ప్రక్కన ఉన్న బోరు బావులు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

## మిర్యాల జన్మదిన వేడుకలు పేదలకు బియ్యం పంపిణీ



**రామగిరి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** సెంటినరీ కాలనీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పేదలకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కొమిరే దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవలమృతి చెందగా నిరుపేదలైన ఆమె కోడళ్ళు రాజమ్మ, లక్ష్మీలకు ఈ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాశం.శ్రీనివాస్ రెడ్డి, పింగిలి.సంపత్ రెడ్డి, బోయినపల్లి.శ్రీకాంత్ రావు, వీరగోని.సంతోష్ గౌడ్, నడిపెల్లి.ప్రదీప్ రావు, బొడిగ.క్రాంతి కుమార్, రాజశేఖర్ రెడ్డి,కిరణ్ కుమార్, చిరంజీవి, గండి శ్రీనివాస్, రాము, మారుతి, సురేందర్రావు, కేశవరావు, ఒర్రె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాజ్వే కల్వర్టు పనుల నిర్మాణం



**కొనరావుపేట: ఆగస్టు.2(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి నూతన కాజ్వే కల్వర్టు పనులు ప్రారంభించారు మండల కేంద్రానికి వెళ్లే వాహనదారులు నిమ్మపెల్లి క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రానికి వెళ్లాలని కల్వర్టు నిర్మాణానికి మండల ప్రజలు సహకరించాలని ఆర్ అండ్ బి ఏ ఈ నవ్యశ్రీ తెలిపారు కల్వర్టు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.

# ముత్తారం సర్కారు దావకానను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ముత్తారం,ఆగస్టు 02(ప్రజా జ్యోతి):** శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని సమయ పాలన పాటించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, హాస్పిటల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన మాట మేరకు సీసీ రోడ్డు నిర్మాణం

### - సిసి రోడ్డు ను ప్రారంభించిన ఐటీ మంత్రి - హర్షం వ్యక్తం చేసిన తాజా మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్



**రామగిరి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి.మంజూర్ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండి.మంజూర్ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా లొంక కేసారం,కల్వచర్ల గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులతో పాటు కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరారు. ఉమ్మడి కల్వచర్ల గ్రామ ప్రజల కోరిక మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని కల్వచర్ల గ్రామానికి సిసి రోడ్డుకు నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు పూర్తయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్వచర్లతో పాటు లొంక కేసారం గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం మంత్రి శ్రీధర్ బాబును మళ్ళీ కలవడం జరుగుతుందని మంజూర్ పేర్కొన్నారు.

# 72 గంటల నిరహార దీక్షను విజయవంతం చేయాలి

### -యూపీఏ రాష్ట్ర కో కన్వీనర్ కుమారస్వామి




**గోదావరిఖని , ఆగస్టు 2(ప్రజా జ్యోతి) :** బీసీ బిల్లు సాధన కోసం తెలంగాణ జాగృతి,యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన 72 గంటల నిరహార దీక్షను విజయవంతం చేయాలని యూపీఏ రాష్ట్ర కో కన్వీనర్ కుమారస్వామి,తెలంగా జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్ విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ నెల 4,5,6,7 తేదీలలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని ఇందిరా పార్క్ లో 72 గంటల దీక్ష చేపట్టనున్నారని వెల్లడించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై బీసీ లను నయవంచనకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. అసెంబ్లీలో బీసీ బిల్లును సమర్థించిన బీజేపీ ఎమ్మెల్యేలు ఇప్పుడు బీసీ బిల్లులో 10 శాతం ముస్లిం లు ఉన్నారని చెప్పడంలో అంతర్యం ఏమిటని,బిల్లులో ముస్లిం లు ఉన్న సంగతి అప్పుడు బీజేపీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు.బీసీ లను మోసం చేయడానికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. బీసీ బిల్లు కోసం చేపట్టిన ఈ ధర్నాలో పెద్దపల్లి జిల్లాలోని బీసీలు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో జాగృతి నాయకులుబండారిశ్రీను, అంది సదానందం, హారిక,నిట్టూరిరాజు, ఆవులరాజేష్, బోల్లం భూమేష్, బొగ్గులసాయికృష్ణ,సృజన్,సాగర్,సన్నీ,పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయ్యాల శంకరమ్మ అనారోగ్యంతో మరణించగా అక్కడి స్థానిక తెరాస నాయకులు బూరుగు వీరన్న గౌడ్ సంప్రదించగా స్పందించి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ దహన సంస్కారాలకు 2000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఆపద ఉన్నదంటే చాలు తన వంతుగా సహాయక సహారాలు అందించడం జరుగుతుందని గ్రామం లో స్థానిక నాయకుల ద్వారా గత 6 ఏళ్లుగా నిరుపేదలకు పెళ్లి, విద్యా ,వైద్యం, క్రీడలు, నిరుపేద ప్రజలకి సహాయ సహకారాలను తాళ్ల పెళ్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ది గ్రావిటీ స్కూల్లో స్నేహబంధం వేడుకలు



**జగిత్యాల రూరల్, ఆగస్ట్ 02, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని ది గ్రావిటీ హైస్కూల్లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల డైరక్టర్ డా. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ స్నేహబంధం అనే దినోత్సవాన్ని ముందస్తుగా పాఠశాలలో విద్యార్థులందరు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది స్నేహం గొప్పదనం వాటి యొక్క విలువలు మొదలైనవి వివరించారు ఈ వేడుకలను విద్యార్థులు అందరూ ఒకరికి ఒకరు ఫ్రెండ్ షిప్ బ్యాండ్స్ కట్టుకుంటు అందరం జీవితాంతం సంతోషంగా వుంటూ కష్ట సుఖల్లో పాలు పంచుకుంటూ ఉందాం అని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ టి లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ సంధ్యారాణి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 02,(ప్రజా జ్యోతి):**
హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) :** యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జనగామ పట్టణం లోని సుదర్శన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ వివరాలను, ఇప్పటివరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా విషయం లో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని జిల్లాలో సాగు కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన కార్యక్రమం నిర్వహణ

**వరంగల్ సిటీ, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):**నగరంలోని స్టేషన్ రోడ్డు లో గల క్రిష్ణా కాలేజీలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు న్యాయవిజ్ఞాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజ మరియు స్థానిక ఇంతేజార్గంజ్ పోలీస్ లు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు ఇంకా అనేక చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన


**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**


**ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 రూపాయల విలువ గల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం**

**వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు**

**మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు-02:**
పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరఫున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.

మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించా మని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సోమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.

అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.